వాయిస్ టుడే

హైదరాబాద్
శనివారం, 13 జనవరి, 2024



## తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ జనవరి 12(వాయిస్ టుడే)నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ఐక్యవేదిక రాష్ట్ర నాయకులు సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడ సంఘం నాయకుల సహకారంతో నూతన సంవత్సర క్యాలెండర్ ను రూపొందించడం జరిగిందని, ఐక్యవేదిక క్యాలెండర్ ద్వారా మన ఐక్యతను చాటే అవకాశం ఉంటుందని దీనికి తెలంగాణ వ్యాప్తంగా ఉన్న మన నాయీబ్రాహ్మణ సంఘాల నాయకులు సంఘాలతో సంభందం లేకుండా సహకరిస్తున్నారని ఇది ఆరో సంవత్సరం దిగ్విజయంగా పూర్తి చేసుకోవడం జరిగిందని గత ఆరు సంవత్సరాలుగా ఈ క్యాలెండర్ రావడం కోసం కృషి చేస్తున్న సంఘియులందరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆవుదుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర సలహాదారులు శ్రీరాముల బాల కిషన్, రాష్ట్ర కార్యదర్శులు ముత్యాల లక్ష్మణ్, అందుర్తి గంగాధర్, గర్శకుర్తి రాజశేఖర్, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక కరీంనగర్ నగర అధ్యక్షా కార్యదర్శులు గడ్డం విరేందర్, శ్రీరాముల రమేష్ (మున్న) తదితరాలు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు



తొర్రూర్ , జనవరి 12, వాయిస్ టుడేబీ :మండల పరిధిలోని పోలేపల్లి గ్రామంలో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు పయ్యాల ప్రవీణ్ మాట్లాడుతూ యువత అన్ని రంగాలలో పాల్గొనాలని అన్ని సేవా కార్యక్రమాల్లో యువత ముందంజలో ఉండాలని యువతకి సందేశాన్నిచ్చిన స్వామీ వివేకానంద నేటి యువతకు ఆదర్శప్రాయుడని అన్నారు . అనంతరం పర్వతాలు సంతోష్ మాట్లాడుతూ భారత దేశం సంస్కృతి సాంప్రదాయం చాలా గొప్పగా వివరిస్తూ యువతకి సందేశాన్ని ఇచ్చారు . ఈ కార్యక్రమంలో సంఘం ప్రోత్సాహకులు శివరాత్రి అంజయ్య ఏనుగంటి మురళి మరియు యూత్ సభ్యులు కాగురాజు గుండ గాని హరీష్ కాగు మురళి శివరాత్రి కుమార్ బొల్లం సంతోష్ పబ్బతి అనిల్ ఏనుగంటి గణేష్ పెద్దవైన శ్రీకాంత్ దిలీప్ వల్లం సాయి దీపక్ పెద్దవైన సురేష్ బండారి సందీప్ తదితరులు పాల్గొన్నారు

## భారతదేశ ఔన్నత్యాన్ని చాటి చెప్పిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద



తొర్రూరు, జనవరి 12(వాయిస్ టుడే: సంస్కృతి,సాంప్రదాయాల విశిష్టత ప్రపంచ నలుమూలల ఎలుగెత్తి చాటిన మహోన్నత వ్యక్తి స్వామి వివేకానంద అని బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ తెలిపారు.ఈరోజు స్వామి వివేకానంద 161వ జయంతి సందర్భంగా స్థానిక బస్టాండ్ సెంటర్ వద్ద బీజేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈసందర్భంగా బీజేపీ తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్ మాట్లాడుతూ భారతీయ ఆద్యాత్మిక గొప్ప తనాన్ని చికాగో లో జరిగిన ప్రపంచ మత మహాసభల్లో ఎలుగెత్తి చాటిన వివేకానంద,అతి చిన్న వయసులోనే భారత దేశం మొత్తం రెండు సార్లు చుట్టి వచ్చిన వ్యక్తి అని కొనియాడారు.యువత తోనే దేశ భవిష్యత్తు ఆధారపడి ఉంది అని యువతలో నిద్రానమై ఉన్న శక్తిని తట్టి లేపి వారిని దేశాభివృద్ధికి దోహదపడే విధంగా ఉపయోగించాలని తపించిన వివేకానంద యువతకు ఆదర్శప్రాయుడని కొనియాడారు.ఇనుప కండరాలు, ఉక్కు నరాలు,వజ్ర సంకల్పం కలిగిన యువత ను నాకు ఇస్తే ఈ దేశానికి స్వాతంత్ర్యం ఇస్తాను అంటూ యువతలో దేశభక్తిని పురిగొల్పిన గొప్ప దేశభక్తుడు వివేకానంద అని తెలిపారు.స్వామి వివేకానందుని బోధనలు మానవాళికి స్ఫూర్తి దాయకం అని, ఆయన స్ఫూర్తి తోనే నరేంద్ర మోడీ గారు దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేసి నవ భారత నిర్మాణం కోసం కృషి చేస్తున్నారు అని తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు మంగళపల్లి యాకయ్య, గడ్డల శేఖర్,గట్ల భరత్,కాగు నవీన్, జలగం రవి, విజయ్ కుమార్,వినయ్ శర్మ, నడిగడ్డ ఉపేంధర్, ఛలపతి రాజ్,గంధం రాజు,నూకల నవీన్, జగదీష్, శ్రీనాథ్, శ్రీనివాస్, సంతోష్, సందీప్, రమేష్, నాగేష్, రేవంత్ పాల్గొన్నారు.



## జి హెచ్ ఎం సి కార్యాలయంను సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ జి హెచ్ ఎం సి కార్యాలయం లో ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ఆరు గ్యారెంటీల డేటా ఎంట్రీ నీ ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డేటా నీ త్వరగా పూర్తి చేసి అర్హులకు పథకాలను అమలు చేయాలని ఆయన అధికారులను కోరారు.

# షూటింగ్ బాల్ క్రీడలో రాణించాలి

### షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్



తొర్రూరు జనవరి 12, వాయిస్ టుడే: షూటింగ్ బాల్ క్రీడలో రాణించేందుకు కృషి చేయాలని షూటింగ్ బాల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. ఏపీలోని విజయవాడలో జరిగే సౌత్ జోన్ నేషనల్ షూటింగ్ బాల్ పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు శుక్రవారం డివిజన్ కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో షూటింగ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశలోనే ఆటలపై ఆసక్తి పెంచుకుంటే భవిష్యత్తులో ఆరోగ్యం పదిలంగా

ఉంటుందన్నారు. ఆయా క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ కీర్తిని సంపాదించిన క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకుని భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదగాలని సూచించారు. క్రీడలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు చేస్తున్న కృషికి ప్రైవేటు రంగం, సామాజికవేత్తలు, ప్రముఖ క్రీడాకారులు తమవంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. క్రీడా మౌలికవసతుల నిర్మాణంతోపాటు సామర్థ్యమున్న క్రీడాకారులను గుర్తించి వారిని ప్రోత్సహించడం, వారికి

అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుండాల్సిన అవసరం ఉందని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడాకారుల సామర్థ్యాలను వెలికితీసి సానబెట్టాల్సిన అవసరం ఉందన్నారు. షూటింగ్ బాల్ క్రీడలో రాణిస్తే విద్య ఉద్యోగాల్లో రిజర్వేషన్ ఉంటుందని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఉద్యోగాలు సాధించేందుకు క్రీడాకోట అందుబాటులో ఉందని తెలిపారు. సిటీ మాల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెరుపల్లి ఐలయ్య, ఏసిఎస్ డైరెక్టర్ కల్వకొలను జనార్ధన్ రాజు, భూ పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ గణపురం సోమయ్య, ముసాజిత్, మునిరుద్దీన్, మంజునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులు వెంటనే రద్దు చేయాలి

**ఐద్వా సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో**
**ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి డిమాండ్**



సూర్యాపేట, జనవరి13 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా విచ్చలవిడిగా నడుస్తున్న బెల్టు షాపులను వెంటనే రద్దు చేయాలని ఆ దిశగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా )రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లు లక్ష్మి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో నిర్వహించిన ఐద్వా సూర్యాపేట జిల్లా విస్తృతస్థాయి సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఇటీవల అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ స్కీములను తక్షణమే అమలు చేయాలని కోరారు. అభయస్తం పథకానికి సంబంధించిన డబ్బులురూ.600 కోట్లు ఎల్ఐసి సంస్థలో ఉన్నాయని, వాటిని వెంటనే విడుదల చేసి సమ భావన సంఘాలలో ఉన్న సభ్యులకు పంచి పెట్టాలని డిమాండ్ చేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం అభయస్తం లబ్ధిదారుల బ్యాంకు వివరాలు తీసుకొని డబ్బులు వారి ఎకౌంట్ లలో వేస్తామని చెప్పిందని కానీ డబ్బులు వేయలేదని నూతన ప్రభుత్వం వెంటనే లబ్ధిదారుల ఖాతాలో నగదు జమ చేయాలనికోరారు. గత 9 సంవత్సరాల కాలం నుండి అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, పింఛన్లు గత ప్రభుత్వం ఇవ్వలేదని నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనేఅర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు, పింఛన్లు ఇవ్వాలన్నారు. కేరళ తరహాలో ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి 14 రకాల నిత్యావసర వస్తువులను పేదలందరికీ పంపిణి చేయాలని కోరారు.దేశంలోబిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళలపై హత్యలు, అత్యాచారాలు,మానభంగాలు నిత్య కృత్యమయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 2024 సంవత్సరంలో జరిగే పార్లమెంటు ఎన్నికల్లో 33 శాతం మహిళలకు రిజర్వేషన్ అమలు చేయాలని కోరారు.ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యురాలు మద్దెల జ్యోతి అధ్యక్షతన జరిగిన ఈ విస్తృత సమావేశంలో ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలుజులకంటి విజయలక్ష్మి, మొగిలిచర్ల రుద్రమ్మ, కుంకు ఆదిలక్ష్మి, అందం నారాయణమ్మ, బచ్చలకూరి మంగమ్మ, పిండిగ నాగమణి, షేక్ ఖాజాబీ, దాసరి మంజుల, రమ, ఎలుగూరి లక్ష్మి, మమత, భాగ్యమ్మ, కొప్పుల రజిత తదితరుపాలున్నారు.



## సెయింట్ మేరీస్ స్కూల్లో ఘనంగా జాతీయ యూత్ డే, భోగి, ముగ్గులపోటి ఉత్సవాలు

నర్సంపేట(వాయిస్ టుడే) నర్సంపేట మండల మహేశ్వరం గ్రామంలోని సెయింట్ మేరీస్ పాఠశాలలో ఘనంగా స్వామి వివేకానందజయంతిని,భోగి, సంక్రాంతి ముగ్గుల పోటి ఉత్సవాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సిస్టర్ జయప్రద మాట్లాడుతూ స్వామి వివేకానంద 1893 లో జరిగిన చికాగో సమావేశంలో మన భారత దేశ గొప్పతనంను ప్రపంచ దేశాలకు తెలియచేశారు,తన జీవితాంతం ఆధ్యాత్మిక ప్రచారానికే త్యాగం చేశారని అన్ని మతాలు సమానమని తన బోధనలు ప్రపంచానికి ఆదర్శమని తెలియచేశారు తదనంతరం బోగి పండ్లు,నవదాన్యలతో,బోగి మంటలు కాగి,సంక్రాంతి ముగ్గుల పోటీలు విద్యార్థులకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు మురళి, సతీష్,మహేష్,పవన్ నరేందర్, మహేందర్, రాజేందర్,శ్రీధర్,సరితసుజాత,భారతి,భవాని,సాహిత్య,రోజా,రాధిక,శారద,రమాదేవి,సౌజన్య ప్రసన్నస్వర్ణ,జ్యోతి,సాహితీ, మంజుల,కృష్ణవేణి,హసీనా భేగం,మమత తదితరులు పాల్గొన్నారు.

**ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- చిలుకానగర్ డివిజన్లో స్వామి వివేకానంద యువక్ సంగ్ అద్వర్యంలో 161 వ జయంతి వేడుకల్లో బి.ఆర్.ఎస్ సీనియర్ నాయకులు షెడ్యూల్ కులాల సేవా సంఘం**



**మేడ్చల్ జిల్లా అధ్యక్షులు శేఖర్ మాస పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బాబు రావు, అవినాష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.**

## యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షునిగా దాసరి మధు నియామకం



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- భువనగిరి పట్టణ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షునిగా 11వ వార్డు బొమ్మయి పల్లి చెందిన దాసరి మధు ను నియమిస్తూ భువనగిరి అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు అవేస్ చిస్తీ పట్టణ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పడిగెల ప్రదీప్ నియామక పత్రం ఇవ్వడం జరిగింది ఈసందర్భంగా దాసరి మధు మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ బలోపేతం చేయడం కోసం అహర్నిశలు కృషి చేస్తానని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కృషి చేస్తామని పట్టణంలో 35 వార్డులలో యువజన కాంగ్రెస్ బలోపేతం చేస్తామన్నారు. నా నియమాకానికి సహకరించిన భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డికి, పీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ గారికి మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ గారికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్ గారికి అసెంబ్లీ అధ్యక్షుడు అవేస్ చిస్తీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్టా గిరీష్ కుమార్ గౌడ్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని కాపాడడంలో పండుగలదే ప్రముఖ పాత్ర

**మున్సిపల్ కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా**

**జీ డబ్ల్యు ఎంసి కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యం లో ముగ్గుల పోటీలు**



వరంగల్ 12 జనవరి(వాయిస్ టుడే ప్రతినిధి) సనాతన ధర్మాన్ని కాపాడడం లో పండుగలదే ప్రముఖ పాత్ర అని బల్దియా కమిషనర్ షేక్ రిజ్వాన్ భాషా పేర్కొన్నారు. శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఆర్ పి లు, టిఎల్ఎఫ్ లకు బల్దియా సౌజన్యంతో మెప్మా ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం సందర్భంగా నిర్వహించిన ముగ్గుల పోటీలను కమిషనర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనగానే ముందు గా గుర్తుకు వచ్చేవి రంగ వల్లులని సంక్రాంతి, భోగి,కనుమ పండుగలను ప్రతి ఒక్కరూ ఆనందోత్సవాలతో జరుపుకోవాలని శుభాకాంక్షలు తెలిపారు.ముగ్గుల పోటీల నిర్వహణ నేపద్యం లో ముగ్గురు సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి వారి ఆధ్వర్యం లో విజేతలను నిర్ణయించడం జరుగుతుందని వారికి బహుమతులను అందజేయడం జరుగుతుందని అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భం గా నేడు 13 (శనివారం) హన్మకొండ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యం లో బల్దియా సౌజన్యం తో ఆర్ట్స్ & సైన్స్ కళాశాల లో ఉ.9 గం.నుండి సా.5 గం.లవరకు కైట్ ఫెస్టివల్స్ , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల వారు పెద్దయెత్తున పాల్గొనాలని, కార్యక్రమం లో భాగం గా ఫుడ్ స్టాల్ లు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

### ప్రజాపాలన కార్యక్రమం..

ప్రజాపాలన కార్యక్రమం లో భాగం గా అభయహస్తం 6 గ్యారంటీల దరఖాస్తులను స్వీకరించడం జరిగిందని అన్నారు. బల్దియా పరిధి లోని హన్మకొండ జిల్లా కు సంబందించి 96 వేల 428 దరఖాస్తులు,వరంగల్ జిల్లా పరిధి కి సంబందించి 1 లక్ష 13 వేల 776 దరఖాస్తులు, మొత్తం గా 2 లక్షల 10 వేల 204 దరఖాస్తుల ఆన్లైన్ లో నమోదు ప్రక్రియ పూర్తి అయిందని, ప్రతి వార్డు నుండి 13% దరఖాస్తు లను క్వాలిటీ చెక్ చేయించడం జరుగుతుందని,వార్డు ల వారిగా పూర్తి అయిన డేటా ఎంట్రీనీ రాండమ్ గా చెక్ చేస్తామని, గతంలో డేటా ఎంట్రీ చేసిన సిబ్బంది తో కాకుండా ఇతర సిబ్బంది తో పరిశీలన జరిపిస్తున్నామని, ప్రతి వార్డు కు వార్డు ఆఫీసర్ వారి పైన సూపర్ విజన్ కోసం సూపర్వైజర్ లను వారి పైన పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించడం జరిగిందని ఈ సందర్భం గా కమీషనర్ తెలిపారు. ఈ కార్యక్రమం లో అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్, హెచ్ ఓ రమేష్,డిప్యూటీ కమిషనర్ కృష్ణ రెడ్డి,సెక్రెటరీ విజయలక్ష్మి,జే ఏ ఓ సరిత,టి పి ఆర్ ఓ రాజేష్ కుమార్ గౌడ్,టి ఎం సి రమేష్,సి ఓ లు తదితరులు పాల్గొన్నారు.